
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి
సోమవారం | 22 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08



# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### రూ.50 వేలు ఎమ్మెల్యే చేయూత

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

దేవరకద్ర, అక్షిత ప్రతినిధి : దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండలం వేముల గ్రామంలో ఈ నెల 17 న అత్యాచార ఘటన అనంతరం మృతి చెందిన దళిత యువతి కుటుంబ సభ్యులను ఆదివారం వేముల గ్రామంలో దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరామర్శించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ వేముల ఘటనకు సంబంధించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం పరంగా అండగా ఉంటూ, ప్రభుత్వపరంగా వారికి రావలసిన పరిహారం అందిస్తామని, అన్ని రకాల సహాయ, సహకారాలు అందజేస్తామని అన్నారు. యువతి సోదరుడిని కుటుంబ సభ్యులు కోరుకుంటే గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు యువతి కుటుంబానికి మూడు నెలల సరిపడ నిత్యావసర సరకులను తహశీల్దార్ అందచేయడం జరిగింది. శాసన సభ్యులు ..మిగతా 2లో

# గాంధీ పేరుతో చెలగాటం సహించం

### రోడ్డెక్కిన కాంగ్రెస్ శ్రేణులు

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును "బాపూజీ రాంజీ"గా మార్చడాన్ని నిరసిస్తూ ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసనగా రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న..మిగతా 2లో



# ధ్యానంతో ప్రశాంతత

### యోగతో ఆరోగ్య సంరక్షణ

### ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

### గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : ధ్యానం ద్వారా ఆరోగ్యం శాంతి చేకూరుతుందని ప్రపంచంలోనే పెద్ద ఎత్తున ధ్యాన కేంద్రం నిర్వహించడం ఆనందదాయకమని దేశ ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. ప్రపంచ జ్ఞాన దినోత్సవ పురస్కరించుకుని ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం కన్హా శాంతి వనంలో ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రంలో ప్రపంచ ..మిగతా 2లో

# అపజయం నుంచే సక్సెస్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో ముగిసిన సైన్స్ ఫెయిర్



ఖమ్మం/అక్షిత బ్యూరో : విద్యార్థులు అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలను సోపానం వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అనేక అపజయాల నుంచి గుణపాఠం నేర్చుకుని రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టారని అదే విధంగా మన ఇస్రో -ఇండియన్ స్పేస్ ..మిగతా 2లో

# ఇక ఇంటి నుంచే యూరియా బుకింగ్

### మొబైల్ యాప్ అందుబాటులోకి

### నేటి నుంచే అందుబాటులోకి.. యూరియా పక్కదారి పట్టకుండా పక్కా ప్రణాళిక



వలిగొండ/అక్షిత న్యూస్: యూరియా కోసం రైతులు భారీగా క్యూలైనల్లో నిలబడి ఇబ్బందులు పడుతుంటారు. మరికొన్నిచోట్ల సమయానికి ఎరువులు దొరకక గొడవలు జరిగిన సందరాలేు ఉన్నాయి. దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రైతులు యూరియాను ఇంటి నుంచి బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పించనుంది. రైతుల ఇబ్బందులకు స్వస్తి చెప్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం ..మిగతా 2లో

## ధ్యానంతో ప్రశాంతత



**మొదటి పేజీ తరువాయి...**

ధ్యాన దినోత్సవం జరుపుకోవడం సంతోషదాయకమని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. ఆరోగ్య సంరక్షణకు యోగా దినోత్సవం సంరక్షణ అని సూచించారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ గవర్నర్ విష్ణుదేవ్ వర్మ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు కమలేష్ జి పటేల్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులతో పాటు కొద్దిసేపు ధ్యానం పాటించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



**మొదటి పేజీ తరువాయి...**

జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జరిగిన సంఘటనపై సమాచారం తెలిసిన వెంటనే ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు.

మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు 18వ తేదీన పోలీస్ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింద అన్నారు. అదే రోజు నిందితుడిని అరెస్టు చేయడం జరిగింది, నిందితుడిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.బాధిత కుటుంబానికి వ్యక్తిగతంగా 50వేల రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అందజేశారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ప్రైవేట్ సంస్థలో అమ్మాయి తల్లికి ఉద్యోగం, తమ్ముడికి ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టల్ లో సీటు ప్రభుత్వపరంగా ప్రవేశం కల్పిస్తామని తెలిపారు ఈరోజు పోస్టుమార్టం రిపోర్ట్ రాబోతుంది.పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు పోలీస్ శాఖ తీసుకుంటుందని తెలిపారు బాధిత కుటుంబానికి వ్యక్తిగతంగా, ప్రభుత్వ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఆర్ డిఓ నవీన్, తహశీల్దార్ రాజు తదితరులు ఉన్నారు.

## గాంధీ పేరుతో చెలగాటం సహించం

**మొదటి పేజీ తరువాయి...**

బీజేపీ ప్రభుత్వం ప్రజల మనోభావాలను గాయపరిచే విధంగా ముందుకు వెళ్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైన బీజేపీ ప్రభుత్వం, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా నీచమైన రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పేరు మార్పు బిల్లును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివ సైదులు, సర్పంచులు శ్వేత, మాధవరావు, పూజెం రమేష్, పాల్వంచ రాములు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మానస, కృష్ణవేణి, నాయకులు కూచిపూడి బాబు, తరుణ్ రెడ్డి, చింతల కృష్ణ, దొబ్బల వెంకటప్పయ్య, రహీం పాషా, సామా శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, వెంకట్రావు, సుధాకర్, ఆదిలక్ష్మి, అప్పన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అపజయం నుంచే సక్సెస్




**మొదటి పేజీ తరువాయి...**

రీసెర్చ్ ఆర్గనైజేషన్ కూడా రెండు అపజయాల తర్వాత మాత్రమే చంద్రయాన్ 3 తో విజయం సాధించి చంద్రునిపై మన శాటిలైట్ దింపగలిగామని వివరించారు. స్థానికంగా లభించే పరిసరాల నుంచి ప్రపంచం మానవాళిని రక్షించే పెన్సిలిన్ తయారు చేసిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గురించి వివరిస్తూ పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్య పరిష్కారాల దిశగా వారి ఆవిష్కరణలు ఉండాలని సూచించారు.900 మంది విద్యార్థులతో ఎగ్జిక్యూటివ్ ప్రదర్శింపచేసి పదిహేను వేల మందికి పైగా విద్యార్థులు వీక్షించిన సైన్స్ ఫెయిర్ ను అందించిన జిల్లా విద్యాశాఖను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి థీమ్ నుండి సీనియర్ విభాగంలో జూనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

ఈ రెండు రోజులలో హాజరైన 4500 మంది విద్యార్థులకు భోజనాన్ని ఆప్యాయ అతిథ్యాన్ని ఇచ్చి ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం వారు అందించి అందరి మన్ననలు పొందారు.

అనంతరం విజేతలకు కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ మెమెంటో ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకు ముందు మధ్యాహ్నం సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ ను వైరా శాసనసభ సభ్యులు రాందాస్ మాలోత్ సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. అనేక ప్రదర్శనలు తిలకించి వారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని జిల్లా సైన్స్ అధికారి ప్రభాకర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఇంటి నుంచే యూరియా బుకింగ్

**మొదటి పేజీ తరువాయి...**

మొబైల్ యాప్ ద్వారా రైతులకు యూరియా అందించనుంది. కొద్ది రోజులుగా జిల్లా వ్యవసాయ అధికారులు డీలర్లకు ఈ యాప్ పై శిక్షణ పూర్తి చేశారు. ఈ సౌకర్యం శనివారం నుంచి అందుబాటులోకి వచ్చింది.

రైతులు గతంలో లాగా ఒకేసారి కాకుండా యూరియాను విడతల వారీగా కొనుగోలు చేయాల్సి ఉంటుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఐదు ఎకరాల్లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులు రెండు విడతల్లో, ఐదు ఎకరాల నుంచి 20 ఎకరాలు ఉన్నవారు మూడు విడతలు యూరియ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. 20 ఎకరాల పైన ఉన్నవారు నాలుగు దఫాలు బుక్ చేసుకోవాల్సి వస్తుంది. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత మళ్లీ 15 రోజులకు తెప్పించుకునే అవకాశం రైతులకు ఉంటుంది. యూరియా బుకింగ్ యాప్లో పాస్ పుస్తకం నంబర్ నమోదు చేయగానే లింక్ చేసిన ఫోన్ కు ఓటీపీ వస్తుంది. ఆది. నమోదు చేసి అడిగిన సమాచారం అందులో పొందు పరిస్తే బుకింగ్ ఐడీ వస్తుంది. యాప్లో బుక్ చేసుకున్న తర్వాత తమకు జనరేట్ అయ్యే నెంబర్ ఆధారంగా తమ రిటైలర్ వద్ద కాకుండా పక్క గ్రామంలోని దుకా ణంలోనూ ఎరువులు పొందవచ్చు. ఈ యాప్ ద్వారా కౌలు రైతులకు సైతం అవకాశం కల్పించారు. కౌలు రైతు యూరియా బుక్ చేసుకుంటే భూ యజమానికి ఓటీపీ వెళ్తుంది. ఈ ఓటీపీ కేవలం



24 గంటలు మాత్రమే ఉంటుంది. ఆలోపు కౌలు రైతు ఎరువులు తీసుకెళ్లాల్సి వస్తుంది.

**అవసరం మేరకే....**

యూరియా పక్కదారి పట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో మొబైల్ యాప్ ను అందుబా టులోకి తీసుకువచ్చిందని అధికారులు చెబుతున్నా రు. గతంలో రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయడంతో కొరత ఏర్పడేది. వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రైతు పూర్తి వివరాలు యాప్లో పొందుపరుస్తున్నారు. దీంతో అనవసరంగా ఎక్కువ మొత్తంలో యూరియా కొనుగోలు చేసేందుకు రైతుల కు అవకాశం లేకుండా పోయింది. కొందరు అవసరా నికి మించి కొనుగోలు చేసి బంధువులకు సరఫరా చేసేవారు. ఇక నుంచి రైతులకు అవసరం ఉన్నంత వరకు మాత్రమే ఎరువులు తీసుకోవాల్సి వస్తుంది.

**మండల వ్యవసాయ అధికారి: అంజనీ దేవి**

**రైతుల సౌకర్యార్థం..**

రైతుల సౌకర్యార్థమే మొబైల్ యాప్ ద్వారా యూరియా పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి. గతంలో లాగా వరుసలో వేచి ఉండకుండా ఇంటి నుంచే అవసరం మేరకు బుక్ చేసుకోవాలి.

# పట్టుదల ఉంటే లెక్కల సాధన సులువు

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** లెక్కలంటే మక్కువతో, కష్టమైన ఇష్టంగా నేర్చుకొని ఉత్తమ ఫలితాలు వచ్చేలా లెక్కలు భోదిస్తూ, విద్యార్థులు లెక్కలంటే ఇష్టం తో సులభంగా నేర్పిస్తూ అందరికి ఆదర్శ%శీ%గా నిలుస్తున్నారు. మాలె శోభారాణి. గణితం ను సులువుగా ప్రయోగాత్మాకంగా బోధించడంలో దిట్ట వారు, పెద్దమునుగాల్చేడ్ పాఠశాల, ఎంబీఎన్ఆర్ లో విధులు నిర్వహిస్తున్న వీరు గణితం లో దాదాపు 100 టిఎల్ ఎం మోడల్స్ స్వయంగా తయారు చేసుకొని విద్యార్థులకు సమస్య సాధనలో, సూత్రం వివరణలో గణిత మోడల్స్ తో బోధిస్తుంది, 6,7తరగగతులలో మాథ్స్ మీద పట్టు రావడానికి కాన్సెప్ట్ వివరిస్తూ అభ్యసన సమర్తయ్యధారంగా బోధన చేస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకునేట్లు చేస్తున్నారు. తన సొంతంగా ఇంట్లో మాథ్స్ ల్యాబ్ నిర్వహిస్తూ, అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. దసరా, వేసవి సెలవులు ఉన్నపుడు డ్రీమ్ ఫార్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 10క్లాస్ వారికి క్యాంపు నిర్వహిస్తూ, గణిత బోధన చేస్తున్నారు.తను ఎక్కడ పనిచేసిన అ పాఠశాల లో 10వ తరగతి రిజల్ట్ 100% వచ్చినవి, వీరి





సేవలకు జిల్లా, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్ ప్రభుత్వం అందజేశారు, నిరంతరం విద్యార్థులు, పాఠశాల గురించి ఎన్నో మంచి పనులు చేస్తూ ముందుకు వెళ్తున్నారు ఇలాంటి వారు సమాజానికి, ఉపాధ్యాయ వర్గానికి ఆదర్శంగా నిలుస్తారు. 2012 నుండి జాతీయ గణిత దినోత్సవం అయినా శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు ను పాఠశాల లో ఘనంగా నిర్వహిస్తూ, పిల్లలకు మాథ్స్ గేమ్స్, టెస్ట్, క్విజ్, రంగోలి నిర్వహిస్తూ మెమోంట్లు, ప్రశంసపత్రాలు అందజేస్తున్నారు.తనకు ప్రతి సంవత్సరలో, శ్రీనివాస రామానుజన్ దీవెనలు అందజేస్తున్నా రని, వారి అంతా విద్యార్థులు ఎదగాలని, మాథ్స్ ఆడుతూ పాడుతూ నేర్చుకోవాలని ఆ దిశగా నేను పాఠశాలలో వినూత్న పద్దతి లో బోధిస్తూ పిల్లలు లెక్కలలో ముందుండే విధంగా చేస్తున్నానని తెలిపారు, గణిత అభిమానులకు, విద్యార్థులు అందరికి జాతీయ గణిత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## కల్తీ గులికలతో మోసపోయిన

# రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి..

**జిల్లా కలెక్టర్ , జిల్లా వ్యవసాయ అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించాలి...**

**మేక అశోక్ రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు..**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో నారు మడి మరియు వెదజల్లి నారు గూళికల మూలంగా సుమారుగా 300 ఎకరాల సరిపడే నారు ఎండి పోవడంతో ఈ విషయాన్ని తెలుసుకొని వెంటనే ఆ గ్రామాన్ని ఈరోజు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి రైతుల పొలాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ యసంగి పంటలో రైతులకు పురుగు మందులు వ్యవసాయ అధికారులు సూచనల మేరకు ఇవ్వాల్సి ఉంది కానీ వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం మూలంగా దీనిపై సంబంధిత డీలర్,సేల్స్ మెన్ పట్టించుకోకపోవడంతో అదనంగా ఆర్థిక భారం రైతులపై పడుతుందని మళ్లీ దున్ని నారు పోసిన కోత దశలో నీరు అందక పంటకాలం పెరిగి దిగుబడి తగ్గి అదనంగా మరింత ఆర్థిక భారంతో రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు స్పందించి గ్రామాన్ని






సందర్శించి రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారము కంపెనీ యజమాని,డీలర్ పై పీడీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన తెలిపారు.పూర్తి వివరాల్లోకి వెళితే.. రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో గత 20 రోజుల క్రితం రైతు ఆగ్రోస్ సేవా కేంద్రం 2 భాషబోయిన బిక్షం దగ్గర గ్రామ రైతులు దాదాపు 30 మంది వెదజలిన వారు నారు మడి పోసినవారు మొత్తం 300 ఎకరాలకు సంబంధించిన రైతులు క్లోమాట 10జి 5 కేజీల గులికలు వాడిన వారం రోజులోపు నారు , ఎద జల్లిన నారు పూర్తిగా ఎండిపోయింది దీనిపై సంబంధిత డీలర్ , సేల్స్ మెన్ రైతులు పిలిపించి వరి నారులు పరిశీలిస్తే వాతావరణ సమస్య అని మళ్లీ వేరే ఇద్దరి రైతుల వద్ద నారుకు సపరేటుగా ఎటు నాలుగు పీట్ల భాగం పీల్పు వేసి అదే గులికలను డెమోగా కంపెనీ వారిచే వేయించడం జరిగింది అయినా మళ్ళీ వారం రోజుల్లో ఆ నారు కూడా ఎండిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్ , నాయకులు సురేందర్ రెడ్డి గ్రామ రైతులు పిట్ట కృషా□రెడ్డి ముక్కామల రవి , కన్నెబోయిన యాదయ్య , జగన్ , వెంకటేశ్వర్లు , మల్లేశం , కమలాకర్ , శ్రీను , సైదులు , యాదయ్య , వెంకన్న , జైకిషన్ ,రామచంద్రం , సురేష్,నాగేష్ , నరేష్ , తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌ని సన్మానించిన బంధువులు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి , వెలిమినేడు గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థానారాయణపురం ఎన్నికల్లో భారీ మెజారిటీతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండవ స్థానంలో గెలుపొందిన ఉప్పల విజయలక్ష్మిలింగస్వామి ని పూలమాలలు, శాలువలతో సత్కరించటం జరిగింది. ఇంతటి మెజారిటీ ఇచ్చిన గ్రామ ప్రజలు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదిగామ నర్సింహ , గోలీ నర్సింహా , వడ్డేపల్లి సైదులు , దూదిగామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కొర్ర రవి నాయక్

**ఏను చెరువు తండాలో బోరు వేయించి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించిన రవి నాయక్**



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం ఏనుగు చెరువు తండాలో 10వ వార్డు నెంబర్ కొర్ర రవి నాయక్. వార్డు సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం. ప్రమాణ స్వీకారం కంటే ముందే. తన సొంత ఖర్చులతో వార్డులో బోరు వేయించి నీటి సౌకర్యాన్ని అందజేసిన స్వతంత్ర అభ్యర్థి రాజు నాయక్ మాట్లాడుతూ. 10వ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే నాకు తెలియపరచవలసిందిగా రవి నాయక్ వార్డు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

## మెట్టుదిగి పరిష్కరించుకోవాలి

**రాజీ మార్గమే... రాచ మార్గం**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** చిన్న చిన్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని సత్వరం ప్రశాంతత పొందాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖరరావు అన్నారు. ఆదివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్ అందజేసిన సందరరేగా కోర్టులో ప్రమాద బాధితులు రూ.15 లక్షలు చెల్లించాలని 2022లో కేసు వేశారని, సంవత్సరాలు పట్టిందని, నేడు భీమా కంపెనీతో రాజిమార్గం లోక్ అదాలత్ లో 5లక్షల రూపాయలు పొంద గలిగారని ఆయన అన్నారు. చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు భార్య భర్తల తగాదాల కేసులు పెండింగ్ పెట్టకుండా సత్వరం పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. కేసుల పరిష్కారమే లక్ష్యంగా పట్టుకు పోకుండా మెట్టు దిగి, మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి భూపతిరెడ్డి, గేమ్స్ కార్యదర్శి కొంక వెంకన్నలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును స్వాగతించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబును షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హ శాంతివనం లో జరుగునున్న కార్యక్రమం కోసం వచ్చిన నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకొనీ శాలువాతో సత్కరించారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

### ఇంటింటికి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీ



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాధవి దంపతుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి అనంతరం ఇంటింటికి ఉచితంగా క్యాలెండర్లు పంపిణీ చేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఏడాది అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, గతంలో కౌన్సిలర్‌గా పనిచేసిన కాలంలో వార్డు అభివ ృద్ధికి చేసిన క ృషిని గుర్తు చేసుకుంటూ, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందరరేగా ఆయన పునరుదాటించారు, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని మీ ప్రేమ అనురాగం కలకాలం ఇలాగే ఉండాలని రానున్న రోజుల్లో సేవలను మరింత విస్త ృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున 12 వ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో వలిగొండ వాసికి గోల్డ్ మెడల్



**వలిగొండ/ అక్షిత న్యూస్:** జాతీయస్థాయి కరాటే పోటీలలో వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన భువనగిరి సాయినాథ్ ఆదివారం హైదరాబాదులోని చందా నగర్ స్టాండర్డ్ షిటీరియో కరాటే ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ భువనగిరి ముత్యాలు ఆదివారం విలేకరులకు తెలిపారు. సాయినాథ్ ను ఇండియా గ్రాండ్ మాస్టర్ పి బాలరాజు అభినందించారు.

# లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

### రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి అపర్ణ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం ఆదివారం న్యాయ సేవా సదన్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి వెంపటి అపర్ణ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాజీ పడదగిన అన్ని క్రిమినల్ చెక్ బౌన్స్ మోటార్ ప్రమాద బీమా కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించడం జరిగిందని న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించడం జరిగిందని లోక్ అదాలత్ తో రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు విలువైన సమయం డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షిదారులు రాజీ పడడం ద్వారా ఇరుపక్షాలు గెలుపొందే అవకాశం ఉందన్నారు. ఇరుపక్షాలు గెలవడం ద్వారా ఇద్దరి మధ్య మంచి వాతావరణం నెలకొంటుందన్నారు. భార్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లోకఆదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి క ృషి చేసినట్లు తెలిపారు.

ప్రత్యేక లోకాదాలకు సహకరించిన భీమా కంపెనీలు పోలీసులను అభినందించారు. ఈ సందరరేగా లోకదాలత్ ద్వారా పరిష్కారమైన ఓ రోడ్డు ప్రమాద కేసులో బాధితుడు తేళ్ల నరేంద్ర సాయి యాక్సిడెంట్ తో చేయి కోల్పోవడంతో శాశ్వత అంగవైకల్యం ఏర్పడడంతో పరిహారం కోసం జిల్లా కోర్టులో కేసు దాఖలు చేయడంతో పిటిషనర్ న్యాయవాది ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాది హరేందర్ రెడ్డి తో మాట్లాడి కేసు రాజీ చేయగా బాధితునికి నష్టపరిహారంగా 39 లక్షల 50 వేలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో లోకదాలత్ ఆవార్డు బహుకరించి పూల మొక్కబహుకరించారు. మరో రోడ్డు ప్రమాద కేసులో బాధితునికి 8 లక్షల రూపాయలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో న్యాయవాది బండారుపల్లి గంగాధర్ పిటిషనర్ న్యాయవాది దొబ్బల సురేష్ సమక్షంలో న్యాయమూర్తి అవార్డు బహుకరించారు. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి గోడిసెల అఖిల. 81 కేసు పరిష్కరించారు. న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు రాంప్రసాదరావు సీనయ్య మురళీమోహన్ శివరంజని దీప రజిని బిందుప్రియ మాధవి అఖిల ఉభయ ఖమ్మం జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శంకర్ మరియు ఇన్సూరెన్స్ ప్రతినిధులు పోలీస్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి గెలుపొందిన వార్డ్ మెంబర్లకు సన్మానం



**తిరుమలగిరి(సాగర్), అక్షిత న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన నాలుగో వార్డ్ మెంబర్ పసుపులేటి క ృష్ణ, ఆరవ వార్డు మెంబర్ మెంబర్ పిట్టల మాధవి ని మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శాగం పెద్దిరెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకెళ్తుందన్నారు. అదే విధంగా నాగార్జునసాగర్ అభివ ృద్ధి ప్రదాత మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మరియు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సహకారంతో మండలాన్ని, గ్రామాన్ని, వార్డులను మౌలిక సదుపాయాలతో అభివ ృద్ధి చేయడానికి తన వంతు సహకారము అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాగం మంగమ్మ లింగారెడ్డి, శాగం అంజి రెడ్డి, మాజీ సర్పంచ్ ఇరిగి గంగయ్య , మైనార్టీ నాయకులు షేక్ సుభాన్, నల్లబోతు సైదయ్య , గ్రామ పార్టీ అధ్యక్షులు నాగేండ్ల భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు అనుముల సాలయ్య, ఈగలఎల్లయ్య, అనుముల శ్రీను, పసుపులేటి జ్వాలనరసింహారావు, షేక్ అక్రమ్ ,నల్లబోతు వెంకటేశ్వర్లు, షేక్ కమాల్, అనుముల శ్రీను, మహిళా నాయకులు శాగం ప్రమీల, వెన్నపూసల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన శిష్య బృందానికి అయ్యప్ప అనుగ్రహం లభించాలి

### ఈదులకంటి గోపాల కృష్ణ గురుస్వామి




**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామం అయ్యప్ప సన్నిధానంకు చెందిన అయ్యప్ప మాలదారులు మండల కాలం పాటు అయ్యప్ప దీక్షను పూర్తి చేసి ఆదివారం శబరిమల యాత్రకు బయలుదేరిన వారి శిష్య బ ృందానికి మార్గమధ్యలో కలిసి ఆశీస్సులు అందించి.. ఇంటింటా అయ్యప్ప నినాద సంకల్పనికి క ృషి చేస్తున్న శిష్య బ ృందానికి రాయపోల్ గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానం ప్రధాన గురుస్వామి ఈదులకంటి గోపాల క ృష గురుస్వామి ఆశీస్సులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుంచి అయ్యప్ప దీక్ష తీసుకునే విధంగా క ృషి చేయాల్సిన బాధ్యత ఉందని ఈ దీక్షల వల్ల మన హిందు ధర్మ పరిరక్షణకు మనవంతు కర్తవ్యం నిర్వహించిన వాళ్ళము అవుతామని తెలిపారు. అలాగే అయ్యప్ప మాలదారులు మండలకాలం పాటు భక్తి శ్రద్దలతో, నిష‘ నియమాలను పాటిస్తూ వారి దీక్ష ను పూర్తి చేసుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. కాబట్టి వారు శబరి యాత్రను క్షేమంగా ముగించుకొని రావాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కుంట్లూర్ రమేష్, నల్ల జగన్, యముడలా రవి, బాలం పవన్ కుమార్, వార్డ్ మెంబెర్ మొలుగు అనిత సంజీవ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# బీజేపీది గాడ్సే వారసత్వం

**గాంధీ పేరు అంటే అంత అయిష్టమా**

**దేశం నుండి బిజెపిని బహిష్కరించాలి**

**డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** బీజేపీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వమని నేడు బిజెపి ప్రభుత్వం విధానాలతో తేటతెల్లం అవుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరసనగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు టిపిసిసి ఆదేశానుసారం ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ నందు గాంధీ విగ్రహం దగ్గర నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ ఈ దేశంలో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం 11 ఏళ్ల పరిపాలల్లో ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పేదరికాన్ని నిర్మూలించాల్సిన ప్రభుత్వమే పేదరికాన్ని పెంచి పోషిస్తుంది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ దేశంలో ప్రతి ఒక్కరికి మరియు ప్రతి పేదవాడికి



ఉపాధి కల్పించి తద్వారా వారి జీవన శైలిని మార్చే విధంగా ఆకలి మరణాలు ఉండకూడదని ఓ బృహత్కర కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ఉపాధిని కల్పించే ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆ పథకం పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గా రూపొందించి ప్రజలకు అందిస్తే ఈనాడు ఆ చట్టాన్ని రద్దు చేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్న ఈ బీజేపీ ప్రభుత్వం పనితీరును ఖచ్చితంగా ఎండగడతాం ప్రజల పక్షాన ప్రజా సంక్షేమ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఇలాంటి ద్వంద వైఖరిని మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్తావని ఈ సందరరేగా గాంధీ గారి విగ్రహం దగ్గర బిజెపి కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు బాలసాని లక్ష్మీనారాయణ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు పై మోదీపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం మొక్క శేఖర్ గౌడ్ బొడ్డు బొందయ్య కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు మలీదు వేంకటేశ్వరరావు లకావత్ సైదులు నాయక్ గజ్జల లక్ష్మీ వెంకన్న పల్లెబోయిన భారతి చంద్రం ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ గజ్జి సూర్యనారాయణ నగర ఓబిసి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ షేక్ రజి భాయ్ నున్నా మాధవరావు బెడద సత్యనారాయణ కిలారి అనిల్ కుమార్ నాళం సతీష్ షేక్ రషీద్ ఏలూరి రవికుమార్ వసీం మహమూద్ బెజ్జం గంగాధర్ విప్లవ కుమార్ రాకేష్ ఫజల్ వెంకట్రావు ఫరీద్ ఖాద్రి సందీప్ షఫీ కే నారాయణ బొమ్మ ఉదయ్ పండు భూక్యా సురేష్ నాయక్ జాని ఊరుకొండ చంద్రిక మంగ అన్నపూర□ సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభంజనం... భారీగా చేరికలు

**కాంగ్రెస్, బిఆర్ఎస్ ల నుండి బిజెపిలో చేరిన ఉత్తరాశిపల్లి గ్రామస్తులు**

**కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** గ్రామాలలో కాషాయ శకం మొదలైందని, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతున్న తీరును చూసి యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని, భారతీయ జనతా పార్టీ ద్వారానే దేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందని గ్రామీణ ప్రాంతాల యువకులు విశ్వసిస్తున్నారని షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాలమూరి విష□వర్ధన్ రెడ్డి అన్నారు.

ఆదివారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం ఉత్తరాశిపల్లి గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలోకి చేరగా బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష□వర్ధన్ రెడ్డి షాద్ నగర్ లోని వారి కార్యాలయంలో కాషాయ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందరరేగా పాలమూరు విష□వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,



గ్రామాలలో కాషాయ శకం మొదలైందని, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతున్న తీరును చూసి యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ ద్వారానే దేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందని, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కొందుర్గు మండలంలో 28 వార్డులు, ఒక సర్పంచ్, ఉప సర్పంచ్ గెలిచి 16 గ్రామాలలో పార్టీ ప్రాతినిధ్యాన్ని ప్రారంభించిందని అన్నారు. బిజెపి ప్రభంజనం మొదలైందని దానిని ఆపడం ఎవరి తరం కాదని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మల్గ లక్ష్మయ్య, మల్గ రమేష్, మల్లేష్, మల్గ శివ, మల్గబిక్షపతి, చాకలి ఆంజనేయులు,మంగలి, వినయ్, మంగలి అనిల్, మంగలి బుగ్గయ్య, ఈర్గాని రమేష్, ఇరుగాని అరుణ్ , సాయి, మాణిక్ ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, కమ్మరి గణపతి, కత్తి రాజు, మలగ మల్లేష్, మల్గ విజయ్, మల్గ శ్రీరామ్, ఆనంద్ , కార్తీక్ , మహేష్, కుమార్ , శివ చరణ్, సాకలి మల్లేష్, మన్న చంద్రయ్య ,చాకలి రమేష్, చాకలి సదానందం, బోయ రామస్వామి, బోయ రాజు, మల్గ భీమయ్య, దొడల శేఖర్, మలగ వెంకటయ్య, మల్గ కొమురయ్య ,నితిన్ , సాలె రాము చాకలి శంకర్, వినీత్ రెడ్డి ,బోయ లక్ష్మయ్య ,ఆరేళ్ల కార్తీక్ ,బోయ నవీన్, బోయ జంగయ్య, ఎం లక్ష్మణ్ , పవన్ చారి, బేనూరి మహేష్, సాలె మహేష్ ,మల్లె శేఖర్ తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్, పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్, ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, మంగలి యాదయ్య, మరాఠి సురేష్, పోతుల శ్రీకాంత్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# జనప్రియ అపార్ట్మెంట్స్ లో సమస్యలపై బాలింగ్ గౌతమ్ గౌడ్ పర్యటన..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** హాఫీజ్ పేట్ డివిజన్‌లోని జనప్రియ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలను స్వయంగా అడిగి, తెలుసుకున్నారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, ఇతర స్థానిక సమస్యల గురించి అసోసియేషన్ సభ్యులు ఆయనకు వివరించారు. ఈ సమస్యలను వెంటనే సంబంధిత, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని గౌతమ్ గౌడ్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గురు ప్రసాద్, మృదుల, ఉమా, మీనాక్షి, కృపాకర్ రెడ్డి, నరేష్, రమేష్, లడ్డు, మరియు కాలనీ వాసులు అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

# గ్రంథాలయ పాఠకులకు సన్మానం

**శాఖ గ్రంథాలయము మునగాల నందు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పాఠకులు ఉద్యోగాలు సాధించిన సందరరేగా సన్మానించుకోవడం జరిగింది**



**అక్షిత న్యూస్ మునగాల:** శాఖా గ్రంధాలయంలో గత కొద్ది నెలలుగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పాఠకులు బేతవోలు గ్రామానికి చెందిన బెల్లంకొండ లక్ష్మీనారాయణ గత మూడు రోజుల క్రితం వెలువడిన గ్రూప్ త్రీ లో సీనియర్ అకౌంటెంట్గా ఆర్థిక శాఖలో అకౌంట్స్ మరియు ట్రెజరీ సెక్షన్లో ఉద్యోగం సాధించిన సందరరేగా వారిని సన్మానించుకోవడం జరిగింది. అలాగే గత కొంతకాలం క్రితం నారాయణ గూడెం గ్రామానికి చెందిన కాకునూరి గోపాల్ రెడ్డి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి అడ్మిషన్ సాధించిన సందరరేగా వారిని కూడా సన్మానించుకోవడం జరిగింది.

ఈ సందరరేగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ శాఖా గ్రంధాలయం మొనగాలకు దాతల సహకారంతో పోటీ పరీక్షలు సంబంధించినటువంటి పుస్తకములను అందించటం ద్వారా తాము ఈ విజయాన్ని సాధించినట్లుగా పేర్కొన్నారు ఇలాగే తాతల సహకారం శాఖ గ్రంధాలయం మునగాలకు ఉండి గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ఇన్చార్జ్ అనంతల శ్రీను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ గ్రంథాలయ అధికారి శ్రీమతి లలితాదేవి పాల్గొన్నారు. మరియు గ్రంథాలయ పాఠకులు ఉపేందర్ నాగరాజు పవన్ షరీఫ్ సాయి రెడ్డి లింగరాజు విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## శబరిమల యాత్రకు బయలుదేరిన శిష్య బృందానికి అయ్యప్ప అనుగ్రహం లభించాలి

**ఈదులకంటి గోపాల కృష్ణ గురుస్వామి**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామం అయ్యప్ప సన్నిధానంకు చెందిన అయ్యప్ప మాలదారులు మండల కాలం పాటు అయ్యప్ప దీక్షను పూర్తి చేసి ఆదివారం శబరిమల యాత్రకు బయలుదేరిన వారి శిష్య బృందానికి మార్గమధ్యలో కలిసి ఆశీస్సులు అందించి.. ఇంటింటా అయ్యప్ప నినాద సంకల్పానికి కృషి చేస్తున్న శిష్య బృందానికి రాయపోల్ గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానం ప్రధాన గురుస్వామి ఈదులకంటి గోపాల కృష్ణ గురుస్వామి ఆశీస్సులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుంచి అయ్యప్ప దీక్ష తీసుకునే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ఉందని ఈ దీక్షల వల్ల మన హిందు ధర్మ పరిరక్షణకు మనవంతు కర్తవ్యం నిర్వహించిన వాళ్ళము అవుతామని తెలిపారు. అలాగే అయ్యప్ప మాలదారులు మండలకాలం పాటు భక్తి శ్రద్ధలతో, నిష్ఠ నియమాలను పాటిస్తూ వారి దీక్ష ను పూర్తి చేసుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. కాబట్టి వారు శబరి యాత్రను క్షేమంగా ముగించుకొని రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కుంట్లూర్ రమేష్, నల్ల జగన్, యముడలా రవి, బాలం పవన్ కుమార్, వార్డ్ మెంబెర్ మొలుగు అనిత సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి నా లక్ష్యం వార్డు మెంబర్ పుర్ర రాజు...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన 9వార్డు మెంబర్ పుర్ర రాజు 9వ వార్డు కాలనీవాసులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వార్డు మెంబర్ గా మొదటిసారి పోటీ చేసిన నన్ను నా కాలనీవాసులు 9వ వార్డు ఓటర్లు అత్యధిక మెజారిటీతో నాకు గెలుపును అందించారు. ఈ గెలుపు నాది కాదు నా కాలనీ వాసులది ఇకముందు కూడా మన వార్డు కోసం పనిచేస్తానని వార్డు అభివృద్ధి నా లక్ష్యమని కాలని వాసులకు తెలియజేస్తున్నానన్నారు. మన వార్డులో ఏ సమస్య ఉన్న మీ వార్డ్ మెంబర్ గా నా బాధ్యతను, కాలనీ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. నన్ను వార్డ్ మెంబర్ గా గెలిపించినందుకు కాలనీవాసులకు మరొక్కసారి హృదయపూర్వక ఆత్మీయ అభినందనలు అని అన్నారు

## నాగార్జున స్కూల్ కు బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** శనివారం జరిగిన గ్లోబల్ ట్రీఫ్ ఫౌండేషన్ – బెంగుళూరు ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ – 2025 కార్యక్రమంలో నాగార్జున స్కూల్ – బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు పొందడం జరిగింది. ఈ అవార్డును సీఆర్పీఎఫ్ డి ఐ జి పి బెంగుళూరు శ్రీ ఏ.పద్మ కుమార్ చేతుల మీదగా నాగార్జున స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు నకిరేకంటి మరియు ప్రిన్సిపాల్ రేఖ.ఎన్ అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవార్డు పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# రాయపోల్‌లో సెంట్రల్ బ్యాంక్‌కు నూతన రూపు రేఖలు

**ఇన్నేళ్ల నిరీక్షణకు ముగింపు..**


**ఖాతాదారుల ఇబ్బందులకు చెక్**

**నేడు నూతన భవనం ప్రారంభం.**

**వరంగల్ రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్ చేతుల మీదుగా ఆవిష్కరణ**




**దుబ్బాక అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ నూతన భవనంలోకి మారుతోంది. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇరుకైన గదిలో ప్రారంభమైన ఈ బ్యాంక్, అప్పటి నుంచి పరిసర గ్రామాల ప్రజలకు



విశ్వసనీయ సేవలు అందిస్తోంది. అయితే కాలక్రమేణా లావాదేవీలు గణనీయంగా పెరగడంతో, చిన్న భవనం ఖాతాదారులకు, సిబ్బందికి అనేక ఇబ్బందులకు కారణమైంది.

**పెరిగిన లావాదేవీలు.. పెరిగిన సమస్యలు**

గత కొన్ని సంవత్సరాలుగా సరైన వసతులు లేకపోవడంతో ఖాతాదారులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొన్నారు. బ్యాంకు సేవలను మరింత విస్తరించాలన్న ప్రజల విజ్ఞప్తులను అధికారులు పరిగణనలోకి తీసుకుని నూతన భవన ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

**ఆధునిక వసతులతో ప్రైవేట్ భవనం**

ప్రస్తుతం బ్యాంకును ఆధునిక సాంకేతికతతో కూడిన ప్రైవేట్ భవనంలోకి మార్చారు. లాకర్ సదుపాయం, గోల్డ్ లోన్, వివిధ రకాల రుణాలు అందించేందుకు అనువైన ఏర్పాట్లు చేశారు. సీసీ కెమెరాలతో భద్రతను పెంచి, విశాలమైన హాల్‌తో ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించారు.

**ఖాతాదారుల ఇబ్బందులకు ముగింపు**

నూతన భవనం ప్రారంభంతో గత కొన్నేళ్లుగా ఖాతాదారులు ఎదుర్కొంటున్న సమస్యలు నేటితో తీరనున్నాయి. రాయపోల్‌తో పాటు పరిసర మండలాలు, గ్రామాల ప్రజలకు ఈ బ్యాంక్ మరింత ఉపయోగకరంగా మారనుంది.

**సేవలను వినియోగించుకోవాలి**

నూతన భవనాన్ని వరంగల్ రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్ నేడు ప్రారంభించనున్నట్లు రాయపోల్ సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ సంజయ్ పాల్ తెలిపారు. ఖాతాదారులు ఆధునిక బ్యాంకింగ్ సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# పీవీ రావు నిజమైన వారసత్వం బలహీన వర్గాలకు రాజకీయ శక్తిని అందించడం..

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీ కృష్ణ పిలుపు..**



**సికింద్రాబాద్ అక్షిత ప్రతినిధి:** బలహీన వర్గాల కోసం అవిశ్రాంత పోరాటం చేసిన మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు లక్ష్యం శక్తే అని, అన్యాయానికి వ్యతిరేకంగా పునరుద్ధరించబడిన పోరాటాన్ని ప్రేరేపిస్తూ ఆయన పోరాటం కొనసాగుతోందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీ కృష్ణ ఆయన మాటల్లో తెలిపారు. .గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని గ్యాస్ మండి వద్ద మన్యశ్రీ పీవీ రావు 21వ పుణ్యతిథి సందర్భంగా ప్రధాన అతిథిగా డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణపాల్గొన్నారు. పీవీ రావును మహానుభావుడు మానవవాది"గా వర్ణిస్తూ, ఆయన గొప్ప ప్రయాణాన్ని గుర్తు చేశారు: బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీలో విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసి, అవసరం కోసం మాల మహానాడు ను సామాజిక, ప్రజా సంస్థగా నిర్మించడం.. పీవీ రావుబాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ల బాటలో పోరాటం చేసి బలహీన వర్గాల ఐక్యత, స్వాభిమానం, రాజకీయ శక్తి కోసం నిజాయితీగా, దృఢంగా పోరాడిన పీవీ రావు తన చివరి శ్వాస వరకు పోరాడారు. అధిక కుల పార్టీలకు తల వంచుకోకుండా, ప్రజాస్వామ్య మార్గంలో పోరాటం చేశారని శ్రీకృష్ణ వివరించారు. "పీవీ రావుకు నిజమైన బలహీన వర్గాలు రాజకీయ శక్తిని స్వాధీనం చేసుకున్నప్పుడే అని ప్రకటించారు.మాల సముదాయం పరిస్థితిపై అవేదన తెలుగు రాష్ట్రాలలో మాల సముదాయం ఎదుర్కొంటున్న తీవ్ర అన్యాయాలపై, ముఖ్యంగా విద్య, ఉద్యోగాల్లో కేటగొరైజేషన్ విధానాల రూపంలో జరుగుతున్న అన్యాయాలపై డాక్టర్ శ్రీకృష్ణ తీవ్ర వేదన వ్యక్తం చేశారు. "ఏ పార్టీ అధికారంలోకి రావడానికి మాల సముదాయం కష్టపడి, త్యాగం చేయకుండా ఉండదు" అని చెప్పారు. అయితే, కొందరు వ్యక్తులు తమ కులాన్ని పాలన పార్టీలకు పెట్టుబడి వేసి, మాలలు అన్ని రకాలుగా బాధపడుతున్నారని లెక్కించారు.ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఐక్య ఉద్యమం కోసం పిలుపు..తెలంగాణలో మాల సముదాయాన్ని తక్కువ చేసి, మోసం చేసిన పాలన పార్టీలు, అధిక కుల పార్టీలకు రాజకీయగుణపాఠం చెప్పాలంటూ మాల సంఘాల నాయకులకు డాక్టర్ శ్రీకృష్ణ పిలుపునిచ్చారు. ఇప్పుడు చేయకపోతే తరాలు అదే అన్యాయాన్ని ఎదుర్కొంటాయి" అని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని స్లమ్స్, కాలనీలు, ఉద్యోగులు, రిటైర్డ్ అధికారులు, నిరుద్యోగ యువత, కార్మికులందరినీ ఐక్యం చేసి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎల్. గిరిజా శంకర్, ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్,కంటోన్మెంట్ ఇన్‌చార్జ్ సురేష్ కుమార్, అంబేద్కర్ సేనా జాతీయ అధ్యక్షుడు మన్నే శ్రీధర్, బోయింపల్లి ప్రతినిధులు సహా నాయకులు ఘనంగా స్మరణార్థం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సామాజిక న్యాయం, శక్తీకరణకు పీవీ రావు శాశ్వత వారసత్వాన్ని బలపరిచింది.

# రిటైరయ్యే ఉద్యోగులకు పెన్షన్ ఏది?





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** రిటైరయ్యే ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షన్ లబ్ధి అందించడంలో పాలకులు విఫలమయ్యారని

ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్ చంద్ర అధ్యక్షతన జరిగిన నల్లగొండ జిల్లా మూడో సభలో ఆయన మాట్లాడుతూ పెన్షన్ తప్ప ఇతర లబ్ధి 20 నుండి 50లక్షల వరకు వచ్చే లబ్ధి ఇవ్వడంలో విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని సామాజిక బాధ్యతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని రాజ్యాంగం ప్రకారం పాలకులు నడుచుకోవడం లేదని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ నైతిక విలువలను పాటించకపోవడం వల్ల సమాజంలో అభివృద్ధి పుట్టుబడిందని ఇటీవల కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి 8 గంట నుండి 12 గంటలకు మార్చడం కార్మికులను బలహీన పరుస్తున్నది గ్రామీణ ఉపాధి పథకం పేరులో గాంధీ పేరును తీసివేసి అందులో అనేక మార్పులు చేసి పేద ప్రజలకు అన్యాయం చేసిందన్నారు.

మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ పిఎఫ్ఆర్డిఏ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ఉద్యోగులకు వర్తింపజేసిన పెన్షన్ వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలన్నారు

ఉచిత పథకాల వల్ల ప్రయోజనం లేదని వాటి స్థానంలో ఉత్పాదక శక్తిని పెంచే పథకాలను ప్రవేశపెట్టి నిరుద్యోగ సమస్యను తీర్చాలని టాప్రా సంఘం అభ్యుదయ పెన్షనర్ల సంఘంగా ఎదగాలని, ప్రజల నుంచి ఒత్తిడి పెరిగినప్పుడే ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని ప్రోత్సహించడం ఆపుతుందన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల కార్మిక నాయకులు ఎం.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం పెన్షనర్ల ప్రయోజనాలు వారి హక్కులపై దాడి చేస్తుందని అతి తక్కువ ఈపీఎస్ పెన్షన్ రూ.1000 అంతకు తక్కువ పొందుతున్న వారు 38 లక్షల మంది ఉన్నారని వారికి కనీస పెన్షన్ పెంచకపోగా వారికున్న అనేక ప్రయోజనాలపై చట్ట సవరణల పేరుతో రద్దు చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ నిధులను షేర్ మార్కెట్ లో పెన్షనర్ల కొరకు కాక కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని ఇది అన్యాయమని దీనిని ఎదిరించి ఉద్యమాలను ప్రజా ఉద్యమాలుగా మార్చాలని ప్రభుత్వ ఉద్యోగుల పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకపోగా ప్రస్తుతం పెన్షనర్లు పొందుతున్న అనేక ప్రయోజనాలపై వివిధ చట్టాల పేరుతో దాడి చేస్తుందని దీనితో డిఎస్ నకారా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించినట్లవుతుందని పే న్షన్ హక్కు కాదు పెన్షన్ కొనుక్కోవాలని సందేశాన్ని ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ విధానం సరికాదన్నారు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ కార్పస్ ఫండ్ లో 8 లక్షల 88 వేల కోట్లు జమ కాగా దాని పై వడ్డీ 58 లక్షల కోట్లు ఈపీఎస్ పెన్షన్ రూపంగా చెల్లిస్తున్నది రూ.23 వేల కోట్లు అని మిగతా రూ.35వేల కోట్లు ప్రభుత్వ ఖజానాలో జమ అయిన పెన్షనర్లకు ఎలాంటి లాభం జరగలేదని తెలంగాణలో 4 లక్షల 25వేల ఉన్నారని అందులో 83 వేల మందికి హైయ్యర్ పెన్షన్ ఇస్తున్నారని 3.42 లక్షల మందికి కనీస పెన్షన్ రూ.9000 చెల్లించాలని సంవత్సరానికి రూ.20,000 కోట్లు బడ్జెట్లో కేటాయిస్తే కనీస పెన్షన్ ఇవ్వవచ్చున్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు 5 డిఏలు పెండింగ్ లో పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురి చేసిందని రెండవ పిఆర్సినివడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని, 2024 మార్చి తర్వాత ఉద్యోగులకు పెన్షనరి బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డులపై కార్పొరేట్ హాస్పిటల్లో నగదు రహిత వైద్యాన్ని అందించాలని, జిపిఎఫ్, లీవ్ ఎన్కాష్మెంట్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలు ఏమైనా నేరుగా తనను కలిసి పరిష్కరించుకోవాలని అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ కడారు ప్రేమ్ చంద్ అన్నారు. పెన్షనర్లు గౌరవనీయులని వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అయితే సాంకేతిక ఇబ్బందుల వల్ల అపుడప్పుడు ఆలస్యమవుతుందని అపోహలకు గురి కావద్దని ఆయన అన్నారు. తొలుత సీనియర్ నాయకులు పాదూరి జాతీయ పతాకం, వి. బంగారయ్య అసోసియేషన్ పతాకం ఆవిష్కరించారు. సభలో మిర్యాలగూడ ఎస్టీఓ ప్రమీల, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపల్లి రాఫెల్, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వాడపల్లి రమేష్, సంఘం సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి, కుంభం సత్తిరెడ్డి, జి.సత్యనారాయణ, ఎల్.మాధవరెడ్డి ,వి. ప్రకాశరావు పి.రామావతారం శంకర్రెడ్డి, అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, నారాయణ, చాపల అంజిరెడ్డి , పట్టేటి కృష్ణయ్య, పి.సత్యనారాయణరావు, పులి కృష్ణమూర్తి, పి.రమణా రెడ్డి, కుకుడాల గోవర్ధన్ పాల్గొన్నారు.

# ఇరిగేషన్ రోడ్డుతో పాటే పంచాయతీ రోడ్డు వేయాలి

## నాగపూర్ గ్రామస్తుల డిమాండ్






**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనుల విషయంలో రేవల్లి మండలం నాగపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రేవల్లి బ్రిడ్జి నుండి నాగపూర్ బిగ్ బావి వరకు ఇరిగేషన్ రోడ్డు పనులు చేపడుతుండగా, వాటితో పాటే నాగపూర్ గ్రామ పంచాయతీ మీదుగా వెళ్లే ప్రధాన రహదారిని కూడా తక్షణమే నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే గ్రామ పంచాయతీ మీదుగా బిటి రోడ్డు నిర్మిస్తామని అధికారులు హామీ ఇచ్చారని, కానీ నేటికీ ఆ ఊసే లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారులు ఇచ్చిన మాట తప్పడం వల్ల ఏళ్ల తరబడి రవాణా ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారి నరకం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఇరిగేషన్ రోడ్డు పనులు జరుగుతున్న తరుణంలోనే, గ్రామ పంచాయతీ రోడ్డును కూడా నిర్మిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నిధులు మంజూరు చేసి, రోడ్డు పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 481 కేసులు పరిష్కారం

## కక్షిదారులకి కుదిరిన ఒప్పందం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 481 కేసులకు పరిష్కారం లభించింది. ఆదివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సత్తయ్య లు కలిసి కోర్టు హల్ లో జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 112, ప్రీ లిటికేషన్ కేసులు 02, బ్యాంక్ కేసులు 09, ఇతర పిట్టి కేసులు 358 పరిష్కరించుకున్నారు. బ్యాంక్ కేసులు ద్వారా 5,95,169/- రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మియాపూర్ డివిజన్ లో సెమిక్రిస్మస్ వేడుకలు ..

## పాల్గొన్న సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లు



**మియాపూర్ అక్షిత ప్రతినిధి..** ఆదివారం రోజు చిట్టిబొమ్మాస్ ఫ్యామిలీ ఆహ్వానం మేరకు మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కు అతిథులు గా సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ తో పాటు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి, క్రిస్మస్ వేడుకలలో పాల్గొనటం జరిగింది. యేసు క్రీస్తు చూపిన బాటలో ప్రజలు ప్రేమ, దయా, కరుణా, మరియు క్షమా గుణాలు కలిగి తోటి వారి కి మేలు చేసేలా క్రియలు ఉండాలని అన్నారు. సమస్త క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పర్వ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ ,ప్రశాంత్,సత్యనారాయణ, బాబ్జి, ఎం.ఆర్.కె.చౌదరి, గిరి, వినోద్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# సేవల్లో ముందుండాలి

## చౌదర్ గూడా యువ నాయకుడు చంద్రబాబు



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** సేవా కార్యక్రమాల అమలుతో గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చౌదరిగుడా యువ నాయకుడు చంద్రబాబు పిలుపునిచ్చారు ఆదివార%శీ% పద్మారం కాంగ్రెస్ నాయకుల ఆత్మీయసమ్మేళనంలో చౌదరిగూడ సర్పంచ్ చంద్రబాబు గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో మెలగాలని ప్రజలతో మమేకమై అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజహర్ అల్లీ జానీ, రాఘవేందర్, రమేశ్ గౌడ్ మరియు పద్మరం, ఎలుకగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పంతకాని సమ్మయ్య



మహాదేవపూర్,అక్షిత ప్రతినిధి: పద్మశాలి సంఘం మహాదేవపూర్ మండల అధ్యక్షుడిగా పంతకాని సమ్మయ్య ను ఆదివారం నియమించారు. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వెలగొండ రాజేంద్రప్రసాద్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పద్మశాలి సంఘాలను బలోపేతం చేయడంలో రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీ గాదె రమేష్ చేస్తున్న కృషి ఫలితంగా అన్ని మండలాలలో పద్మశాలి సంఘం కమిటీలను నియమించడం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే రాజకీయ పదవులలో పద్మశాలి సంఘం బాధ్యులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సూచించారు.

## ముగిసిన లోక్ అదాలత్

**లోక్ అదాలత్‌లో పలు కేసులు రాజీ**

**కేసుల పరిష్కారంలో పోలీసులు, న్యాయవాదులు**

**సహకరించిన అందరిని అభినందించిన అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి**





షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : సివిల్, క్రిమినల్, బ్యాంక్, టెలిఫోన్ డిపార్ట్మెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్, పిట్టి కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై ఆదివారం సాయంత్రం ముగిసింది. లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని వివిధ క్రిమినల్ మరియు సివిల్ కేసులలో రాజీ కుదుర్చుకోగా డ్రంక్ అండ్ డ్రైవ్ పిట్టి కేసులలో జరిమానాలు విధించారు. ఈరోజు జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో 4 బ్యాంకు కేసులు, 29 టెలిఫోన్ డిపార్ట్మెంట్ కేసులు , 326 క్రిమినల్ కేసులు, ఒక సివిల్ కేసు, 557 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మొత్తం కలిపి 917 కేసులు పరిష్కరించబడ్డాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు పిటి కేసులలో 11,53,140/- జరిమానాలు విధించబడ్డాయి. లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని 16వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు.

# కమ్మ సేవా సమితి షాద్ నగర్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఆరేకపూడి గాంధీ





షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ రాసోయి హెూటల్ లో కమ్మ సేవా సమితి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సివిఆర్ న్యూస్ అధినేత చలసాని వెంకటేశ్వర రావు , పీఏసీ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు అరెకపూడి గాంధీ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అరెకపూడిగాంధీ మాట్లాడుతూ... షాద్ నగర్ కమ్మ సేవా సమితి ఏర్పాటు అయిన దగ్గర నుండి గత పది సంవత్సరాలుగా వనభోజనాలకు, ఈ క్యాలండర్ ఆవిష్కరణకు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వచ్చే కొత్త సంవత్సరం 2026 లో ఒక కొత్త వరవడితో ముందుకు వెళ్ల బోతునట్లు ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 5 ఎకరాల భూమికి సంబంధించిన న్యాయ పరమైన సమస్యలు చేయించుకొని, అక్కడ దాతల సహకారంతో ఒక బ్రహ్మాండమైన నిర్మాణాలు చేపట్టి, వచ్చే ఆదాయంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్రాదులకు , మన బంధువులకు ఉపయోగయాదే కార్యక్రమాలతో ముందుకువెళ్దాం అన్నారు. మనం ఎంత చేసినా ఏద్చే వాళ్ళు ఏడుస్తూనే ఉంటారని, వాళ్ళ కర్మకు వాళ్ళను వదిలేయాలని, వాళ్ళ రాత అంతే అన్నారు. మన కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్య , ఇబ్బంది వచ్చినా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమ్మసేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చలసాని వెంకటేశ్వర రావు, అధ్యక్షులు అరెకపూడి గాంధీ, కోశాధికారి నాగభూషణం, హైదరనగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, షాద్ నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి వెంకటరావు, కార్యదర్శి పినపా ప్రభాకర్, కోశాధికారి వట్టికొండ ఏరయ్య, సలహాదారులు గుదే వసంతరావు, బదారుపల్లి నాగేశ్వరరావు, మక్కపాటి మల్లేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాస రావు, మండవ మురళీధర రావు, నాయకులు రామసుబ్బారావు, హరికృష్ణ, పీలం అనిల్, కట్టా హరి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## నూతన సర్పంచులకు సన్మానం



తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి: నూతనంగా గెలుపొందిన సర్పంచులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తిరుమలగిరి మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి తుంగతుర్తి నియోజకవర్గం లో 105 మంది సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకున్నారని చెప్పారు. సర్పంచుల గెలుపు కార్యకర్తల విషయం అన్నారు. తాను గెలిచిన అప్పటినుండి ఇప్పటివరకు అనేక గ్రామాలలో నిధులు మంజూరు చేయించి పనులను చేయించామని లచెప్పారు. తిరుమలగిరి మండలంలోని పేద విద్యార్థులకు విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కాలేజి మంజూరు చేయించారని చెప్పారు. 10 సంవత్సరాలు అధికారం లేకున్నా కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాలలో ఇబ్బంది పడుతూ పార్టీని కాపాదారని చెప్పారు. తన దగ్గరికి ఎవరైనా వచ్చి ఏదైనా చెప్పుకోవచ్చు అని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని చూస్తుందని చెప్పారు. బిక్కేరు వాగు వెంట చెక్ డ్యామ్ లు పూర్తి చేయించి 12 వేల ఎకరాలకు నీరు అందిస్తున్నామని, దేవాదుల ప్రాజెక్టు కాలువ ద్వారా నీటిని రప్పించడానికి 35 కోట్లు మంజూరి చేయించామని త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. 10 ఏ%శీ%ద్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని,కాంగ్రెస్ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కట్టుకుంటున్నారని చెప్పారు. సర్పంచ్లను గెలిపించిన మాదిరిగా గ్రామాల్లోని కాంగ్రెస్ సైన్యం ఎం టి సి,జెడ్ పి టీసీ గెలిపించుకోవాలని కోరారు.సర్పంచ్ లుగా మహిళలు గెలిచారని, రేవంత్ రెడ్డి మహిళకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు,ఉచిత కరెంట్,500 లకే గ్యాస్,బస్సు సౌకర్యం కల్పించారని ఈ ప్రజా ప్రభుత్వాన్ని అందరూ దీవించాలని కోరారు. ఓడిన వాళ్ళు భయపడకుండ ప్రజల మధ్యనే ఉంటూ పని చేయాలని చెప్పారు.పక్కగ్రామమైన తాటిపాముల గ్రామానికి చెందిన మ%శీ%త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరో మంత్రి వెంకట్ రెడ్డి,ఎం పి కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు మంజూరు చేయించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఈ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, ధారావతు జుమ్మిలాల్ నాయక్,కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, కందుకూరు లక్ష్మయ్య, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## నందికొండలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు**





నాగార్జునసాగర్ - అక్షిత ప్రతినిధి: వైఎస్సార్‌సీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలో ఆదివారం ఆయన అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక కమలానెహ్రూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళు, బ్రెడ్‌ను పంపిణీ చేసి.రోగుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటూ వారికి మనోధైర్యం కల్పించిన కార్యకర్తలు, పుట్టినరోజును సేవా దినంగా మలిచారు.అనంతరం హిల్ కాలనీ మెయిన్ బజార్‌లో కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా కొనసాగించారు. ఈ సందర్భంగా జై జగన్ నినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగింది.పేదలు, బలహీన వర్గాల పట్ల వైయస్ జగన్‌కు ఉన్న మానవతా దృక్పథాన్ని గుర్తు చేస్తూ, పుట్టినరోజును సేవా దినంగా మలిచామని జగన్ అభిమానులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితం కాకుండా తెలంగాణలోనూ వైయస్ జగన్‌కు ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదని, ఆయన పట్ల ఉన్న అభిమానమే ఈ వేడుకలకు నిదర్శనమని అభిమానులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, పుల్లారావు, బద్రి, చందులాల్, శివ, రమణ, వెంకటేష్, సురేష్, రాయపూడివిజయ్, నాని, శివ నాయక్, కార్తీక్, వర్షిత్, రాము, భరత్, విష్ణు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.